జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 25 | జూన్ | 2025 ◆ పేజీలు : 6



## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



- ఇసుక మాఫియా ఓనర్లకు మాస్ వార్నింగ్ ఇచ్చిన ఎస్సై కూచిపూడి జగదీష్, తహసిల్దార్ లూధర్ విల్సన్

**తిరుమలాయపాలెం, జూన్ 24, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సాకుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మాఫియాను అరికట్టే దిశగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మంగళవారం ఇసుక మాఫియా ఓనర్లకు మండల అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్, తహసిల్దార్ లూధర్ విల్సన్ మాట్లాడుతూ పడమర తండా, హైదరసాయిపేట, కాకరవాయి, ముజాహిద్ పురం మిగతా 2 లో...

## వన మహోత్సవం సందర్భంగా ...

# బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి



### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, మిగతా 2 లో...

## భూమి అమ్మినోళ్ళే ...

# కేసులు పెట్టిస్తుండ్రు

- మా పెద్దమ్మ, పెదనాన్నలను మాయమాటలతో నమ్మిస్తూ, నాటకం ఆడిస్తున్నారు.
- కావాలనే కుట్రలు చేసి. తప్పుడు కేసు నమోదు చేయించారు.
- నాతో బయానా కట్టించి.వేరొకరికి అమ్మారు.
- ఇది న్యాయమా అని ప్రశ్నిస్తే..సంతకాలు పోర్జరీ అంటున్నారు
- ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధం
- విలేకరుల సమావేశంలో బాధితుడు మిడికంటి రాజశేఖర్ రెడ్డి



**పాలేరు జూన్ 24 ప్రజా జ్యోతి:** మా పెద్దమ్మ, పెద్దాయన భూమిని అమ్ముతానంటే కొనుగోలు చేశాను. రూ.29లక్షల భయానగా ఇచ్చాను. అదే భూమిని మరొకరికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ విషయం మా పెద్దమ్మ, పెద్దనాయనను అడిగితే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు.. మా బంధువు మిగతా 2 లో...

## మున్నేరు రిటైనింగ్ వాల్

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు ఇవ్వనున్న ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, మిగతా 2 లో...



## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి...

గ్రామాల నుండి అక్రమంగా తరలిస్తున్న, ఇసుక మాఫియా ఓనర్లకు, ఇసుక పర్మిషన్ గురించి తెలియపరిచారు. ఇందిరమ్మ ఇండ్లకు తప్ప, అక్రమంగా ఇతరులకు తరలిస్తే, కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్, తహసిల్దార్ లూథర్ విల్సన్, వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి, డిటి సుధీర్, ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమి అమ్మినోళ్ళే... కేసులు పెట్టిస్తుండ్రు

మొదటి పేజీ తరువాయి...

కావాలని విచ్ఛిన్నం చేయాలని తనపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని బాధితుడు రాజశేఖరరెడ్డి వాపోతున్నాడు. మంగళవారం కూసుమంచి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామపంచాయతీ పరిధి, గొల్లగూడెంకు చెందిన మిడికంటి రాజశేఖర్ రెడ్డి, తన సొంత పెద్దమ్మ, మిడికంటి దమయంతి, పెద్దనాన్న మిడికంటి అబ్బిరెడ్డిలకు కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో గల సర్వేనంబర్ 718/ఆ1, 946,950/ఆ, 950ఈలలో గల 3ఎకరాల11గుంటల వ్యవసాయ భూమి ఉంది. అట్టి భూమిని దమయంతి, అబ్బిరెడ్డిలు రాజశేఖర్ రెడ్డికి ఎకరం అమ్మేందుకు సిద్దమై తన వద్ద బయానా పత్రం రాయించుకుని ముందుగా రూ.10లక్షలు నగదు రూపంలో,రూ.19లక్షలు బ్యాంకు నుంచి చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ అగ్రిమెంట్ 2022వ సంవత్సరం జూలై 4వ తేదీన జరిగిందని, ఇంకా మిగిలిన డబ్బులను చెల్లిస్తే తనపేరున రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఆనాడు అంగీకరించారని తెలిపారు. ఈ క్రమంలో ఖమ్మంరూరల్ మండలం ఓ పార్టీ నాయకుడు మిడికంటి చినవెంకటరెడ్డి చొరవ తీసుకుని, తనపై కక్షకట్టి పెద్దమ్మ దమయంతి, అబ్బిరెడ్డిలను మాయమాటలతో తనవైపు మలచుకుని బయానా అగ్రిమెంట్ లో సంతకాలు ఫోర్జరీ అని, డబ్బులు కూడా తమకు ఇవ్వలేదని అబద్దం ఆడుతూ తనపైనే తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. అదే భూమిని వేరేవాళ్లకు అమ్మి, రిజిస్ట్రేషన్ చేస్తుండగా తాను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయాడు. దీనంతటికీ కారణం తన బాబాయేనని, తమ కుటుంబం ఎంతో ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా ఉండే వారమని తెలిపారు. మా బాబాయ్ కి ఎంతో చేశానని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉంటూ మా గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నానే ఆలోచనతో నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు మా బాబాయి దుర్బుద్ధితో తమపై కక్షకట్టి వయస్సు పై బడిన తమ పెద్దమ్మ, పెదనాన్నలతో అబద్ధం ఆడిస్తున్నాడని వాపోయాడు. ఇప్పటికైనా తనకు ముందుగా జరిగిన భూమి బయానా అగ్రిమెంట్ ప్రకారం తనకు న్యాయం చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో న్యూ విజన్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాలేజ్ లో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి,సాగర్ పాల్గొన్నారు.

# వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

మొదటి పేజీ తరువాయి...




భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీ.ఎస్.,అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి




మొదటి పేజీ తరువాయి...

అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు.మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ సేవలను వినియోగించుకోండి

- ఏపిఎం పెడమర్తి వెంకటేశ్వర్లు



**కారేపల్లి,జూన్24,ప్రజా జ్యోతి:** మహిళలు తయారు చేసేటటువంటి చేతి ఉత్పత్తులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళ మార్ట్ ద్వారా అమ్మకపు సేవలు కొనసాగిస్తున్నా మని!ఇందిరా క్రాంతి పదం స్వయం సహా యక సంఘాలు,సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపి ఎం పి డమర్తి వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..ఇందిరా క్రాంతి పదం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు మండలంలో వారు పండించిన పంటలు, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, నాణ్యమైన సిరి ధాన్యాలు జొన్నలు సజ్జలు ఉలువలు మక్కజన్న పిండి కందులు పెసలు బొబ్బర్లు ద్వారా తయారుచేసిన ప్రాసెస్ పిండి కానీ, రవ్వగాని వాటిని, చేతుల ద్వారా చేసిన ఉత్పత్తులను జిల్లా గ్రామీ ణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి ద్వారా మహిళలు పం డించిన పంటలు , వెజ్ నాన్ వెజ్ పచ్చళ్ళు, పాల ఉత్పత్తులు ద్వారా తయారుచే సిన స్వీట్స్,పిండి వంటలు మొదలగు ఉత్పత్తులు ఖమ్మంలో ఐకెపి సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఖమ్మం మహిళా మార్ట్ లో ఈ ఉత్ప త్తులన్నీ అమ్ముతారని,మీ తరపున వారే స్వయంగా పబ్లిసిటీ చేసి మీ ఉత్ప త్తులను అమ్మి మీకు రావలసిన డబ్బులను మహిళా సమాఖ్య ద్వారా చెల్లి స్తారన్నారు. అదేవిధంగా అటవీ ఉత్పత్తులైనటువంటి తేనే,కుంకుడు కాయలు,చింత పండు,వేప నూనె, నేలవేము శతావరి బంక,కొండ చీపుర్లు ఇస్తారా ఆకులు ఇతర అటవీతర ఉత్పత్తులను కూడా మీ దగ్గర నుంచి సేకరించి వాటి ని ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ప్రజలకు అమ్మి మీకు డబ్బులు ఇస్తార న్నారు.సర్పు, సబ్బులు, అగరవత్తులు, కొవ్వొత్తులు, ఇతర చేతి అల్లికలు, బం జారా జాతి ఉత్పత్తులు ప్రత్యక్షంగా అమ్ముకుంటున్న ఏ వస్తువులైనా సరే మా కు తెలియపరచినట్లయితే వాటిని కూడా మేము అమ్మకం చేసి డబ్బులను తిరి గి మీకు ఇప్పిస్తామన్నారు.సింగరేణి మండలంలోని ఇందిరా క్రాంతి పదం స్వయం సహాయక సంఘాలు,సభ్యులు ఈ అవకాశమును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్యతగా తీసుకోవాలి

- అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మాదకద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్య తగా తీసుకోవాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్, ఇంది రా నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్లోగ న్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. నినాద రచన పోటీలలో ప్రతిభ చూపి న విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజా యి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో టీ జి ఏ ఎన్ బి డి ఎస్ పి శ్రీధర్,సీఐ విజయ్, ఖమ్మం ఆర్బన్ ఇన్స్ పెక్టర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.

# యువ జర్నలిస్టు దత్తురెడ్డి హఠాన్మరణం బాధాకరం : మాజీ ఎంపీ నామ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈనాడు వరంగల్ రిపోర్టర్ జీడిపల్లి దత్తురెడ్డి హఠాన్మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే తనదైన శైలిలో పత్రికా రంగంలో గుర్తింపు పొందిన దత్తురెడ్డి గుండెపోటుతో మరణించటం బాధాకరమన్నారు. పత్రికా రంగం బాధ్యతతో పనిచేసిన దత్తురెడ్డి లాంటి యువ పాత్రికేయుడిని కోల్పోయిందని, ఆయన చేసిన సేవలు మరవలేనివని నామ తెలిపారు. దత్తురెడ్డి మృతిపై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కట్టెకోల కోదండం ఆశయ సాధనకు ఉద్యమించాలి

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు




**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కట్టేకోల పెద్ద కోదండమ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బోదులబండ గ్రామంలో కట్టెకోల కోదండమ్ 33 వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల నాయకులు కట్టెకోల వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి నైజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరులో కట్టెకోల కోదండం పాల్గొని గుల్బర్గా జైలు జీవితం గడిపారన్నారు. గ్రామ సర్పంచిగా ఎన్నికై గ్రామంలో రైతులు, కూలీలు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, సంగ్ పరివార్ శక్తులు హిందూ ముస్లిం తగాదాగా చిత్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. నాటి నైజాం సర్కార్ పాలనలో జమిందార్లు, జాగిర్దారులు, పటేళ్లు, పట్వారిలంతా హిందువులేనని తెలంగాణ ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుని తీవ్ర ఇబ్బందులు గురి చేశారని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ నిరంకుశ విధానాలకు పాల్పడుతుందన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజల మధ్య మతం పేరుతో కులం పేరుతో ఘర్షణలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. బూర్జువా మీడియాని చెప్పు చేతుల్లో పెట్టుకొని భారత్ వెలిగిపోతుందంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలంటూ డిమాండ్ చేస్తూ రాబోయే రోజులలో ప్రజలందరిని ఐక్యం చేసి కట్టేకోల కోదండం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పార్టీ శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, చింతలపాటి భాస్కర్, చిన్నికృష్ణ, ప్రజానాట్యమండలి కళాకారులు కాల్వ కోటేశ్వరరావు, గాదే వెంకటేశ్వర్లు, కండక్టర్ వెంకటేశ్వర్లు, జగదీష్, గుండు వీరభద్రం, అనంతు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పైకం బకాయిల కింద జమ చేయ్యోద్దు సీపీఐ(ఎం)



**కారేపల్లి, జూన్24 , ప్రజా జ్యోతి:** రైతు పెట్టుబడికి రాష్ట్రం ప్రభుత్వం ఎకరాకు రూ.6వేలు రైతు ఖాతలో జమ చేస్తే వాటిని బ్యాంకర్లు వారి పాత బకాయిల క్రింద జమ చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుభరోసా పైకాన్ని రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్ బీఐ మేనేజర్ కళ్యాణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో రైతు భరోసా విడుదల చేయటంతో రైతులు పెట్టుబడికి అసరాగా ఉంటుందని బ్యాంకులకు వెళ్లగా బ్యాంకర్లు రుణాలు రెన్యూవల్ చేసుకోలేదని డబ్బులు ఇవ్వకుండా వెనుకకు పంపుతున్నారన్నారు. రైతు భరోసాతో పాటు పెన్షన్ పైకం, ఉపాధీ కూలీ పైకం, పంట నష్టపరిహార పైకాలు రైతులకు ఇవ్వకుండా బ్యాంకర్లు ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. రైతులు గతంలో మ్యాన్యూవల్ పహాణీపై రుణాలు తీసుకున్నారని ప్రస్తుతం అవి చెల్లక తప్పని సరిగా భూమి పాస్ పుస్తకాలుంటేనే రెన్యూవల్ చేస్తుండటంతో పేదల రుణాలు రెన్యూవల్ కు నోచుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేస్తామని చెప్పటంతో రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని మాఫీ సగంలోనే ఆపి వేయటంతో రుణాలు గడువుతీరిన బకాయిలుగా మారాయన్నారు. రుణమాఫీ కాక రుణాలు రెన్యూవల్ కాక వచ్చిన రైతు భరోసా పైకం చేతికి అందక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనేస్పందించి రైతు భరోసా, పెన్షన్, ఉపాధి కూలీల పైకాలను హోల్డ్ నుండి తీసివేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాష్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కల్తి భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నేలకొండపల్లి మండల కేంద్రం లో ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...సామాజిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితుల కారణంగా రెగ్యూలర్ గా పాఠశాలలో చేరని వారికీ, చేరి మధ్యలో మానేసిన వారికి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ తమ యొక్క విద్యార్హతల పెంచుకునేందుకు పదో తరగతి లో ప్రవేశం పొందుటకు అవకాశం కల్పించిందని అన్నారు. తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో ఓపెన్ స్కూల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఉన్నతపాఠశాల లో కేంద్రం ను ప్రారంభించినట్లు తెలిపారు. 31–08–25 నాటికి 14 సంవత్సరాలు వయుస్సు నిండిన వారు ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. అడ్మిషన్ జనరల్ వారికి రూ.1550, ఇతరలకు రూ.1150 లు చెల్లించాలని సూచించారు. వచ్చే నెల 12 నుంచి ఆగస్టు 12 వరకు ఆవకాశం ఉందని తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేదెలు మృతి



**కారేపల్లి, జూన్24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంమైనకారేపల్లి గ్రామానికి చెందిన రైతు ఇమ్మడి సీతారాములు. తన పాడి గేదెలను మంగళవారం రోజువారీగా మేతకు పంపినాడు. విశ్వనాధపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లో వ్యవసాయ భూములో విద్యుత్ తీగలు కిందపడి ఉండడంతో మేతకు వెళ్లిన గేదలకి తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే షాక్ తో మృతి చెందాయి.ఆ రైతు కుటుంబానికి జీవనాధారమైన పాడి గేదెలు చనిపోవడంతో రైతు మనోవేదనకు గురైనాడు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన సుమారు రెండు లక్షల రూపాయలవిలువ చేసే పాడి గేదెలను కోల్పోవడం దురదృష్టకరమని రైతుకు మండల విద్యుత్ శాఖ నుంచి, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని, పాడి గేదెల కోల్పోయిన రైతు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ ను చేయండి

- జిల్లా కలెక్టర్, డీఈవో లకు వినతి పత్రం అందించిన ఆప్



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి :** జిల్లాలో ప్రవేట్ పాఠశాలల ఫీజుల పై నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్, డీఈవో లను ఆఫ్ ఈస్ట్ జోన్ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి, డీఈఓ ఎస్.సత్యనారాయణ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవటం తో ప్రవేట్ పై వెళ్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భీమా రూ.3 లక్షలు అందజేత



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి :**మండలం లోని గువ్వలగూడెం గ్రామంలో భీమా నిధి రూ.3 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. గ్రామానికి చెందిన సాయి జ్యోతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు రావెళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందారు. అమె రుణం ద్వారా ఇన్సూరెన్స్ చెల్లించటంతో రూ.3 లక్షల భీమా నిధి ని మంజూరు చేశారు. మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సురేఖ, గ్రామ పెద్దలు జిల్లపల్లి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వర్లు. వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ రోడ్డు వెడల్పులు మార్కింగ్ ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:**ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని పి ఎస్ ఆర్ రోడ్డును 60 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. నగరంలోని వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యం లో, నగరపాలక సంస్థ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తక్కువ చేసే దిశగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది.ఈ మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఈ రోజు పి ఎస్ ఆర్ రోడ్డులో విస్తరణ పనులకు సంబంధించి మార్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ రోడ్ విస్తరణ పనుల ద్వారా వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, ట్రాఫిక్ సమస్యలు భారీగా తగ్గే అవకాశం ఉంది.నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలతో ఖమ్మం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

## రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- కిసాన్ సెల్ మండల అధ్యక్షులు యర్రి కృష్ణారావు..



**తల్లాడ, జూన్24 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో రైతులను అన్ని విధాల ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ తల్లాడ మండల అధ్యక్షులు యర్రి కృష్ణారావు అన్నారు. మంగళవారం తల్లాడ మండలం మల్లవరం రైతు వేదికలో ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా రైతు సంబరాలను ఘనంగా నిర్వహించి, సీఎం ఇతర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, యర్రి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, భూక్య అంజయ్య, పడాల రత్తయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ

- నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు.అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజీ యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు, చామకూరి వెంకటనారాయణ, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్, కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం, వాంకుడోత్ దీపక్ నాయక్, విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం, బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్, జగదీశ్, జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం, మహమూద్, భూక్యా సురేష్ నాయక్, కందుల శ్రీనివాస్, కొలికపొంగు రమేష్, పాషా , గాదర్ బాబు, కలిమెల భద్రం, ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ, దామా స్వరూప, ఊరుకొండ చంద్రిక, చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల స్థితిగతులను మెరుగు పరిచేందుకే అభియాన్ పథకం

- ఎంపీడీవో, జి. సురేందర్



**కారేపల్లి, జూన్ 24, ప్రజా జ్యోతి:** గిరిజనుల స్థితిగతులను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ధర్తీ అభిజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకము మంగళవారం సింగరేణి మండల పరిధిలోని గిరిజన గ్రామమైన జమాలపల్లిలో ఎంపీడీవో జి. సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు నమోదు చేయుట కొరకు సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సింగరేణి మండలంలో ఈ పథకము ఈనెల 15వ తేదీ నుండి నుండి 30వ తేదీ వరకు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద గిరిజన తండాలలో గ్రామాలలో వారికి కావలసిన కనీస సదుపాయాలు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా గ్యాస్ వంటి మౌలిక సదుపాయాలు, తదితర అంశాలను సర్వే ద్వారా తెలుసుకొని అట్టి సర్వేను కేంద్ర ప్రభుత్వంకు పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సంబందించిన శాఖల ద్వారా వారికి కావలసిన కార్డులు వారి గ్రామములో నే అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో ఐటిడిఎ తరఫున అధికారులు పంచాయతీ కార్యదర్శి వై. సురేష్ ఎపియం పై.వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో సంబరాలు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి,జూన్25, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని రైతు వేదికల్లో రైతు భరోసా సంబరాలు మిన్నంటాయి.మంగళవారం మండల పరిధిలోని అప్పాయిగూడెం రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతుల సమక్షంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు వీక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ లుమాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికిరాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి,తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసిందని,ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్,సెక్రటరీ కృష్ణవేణి,ఏఈఓ ఎస్కే.మున్ని,మండల కాంగ్రెస్ నాయకులు ఈసాల ఛాయాదేవి, ధారావత్ హేమలత, షఫీ, బానోతు రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వ్యక్తి పట్టుబడి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డు లో అన్నవరపు అంజిరెడ్డి తండ్రి వెంకట నరసింహారెడ్డి 45 సంవత్సరాలు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ తన ఇంట్లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ మంగళవారం జాయింట్ ఆపరేషన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ సైదులు,టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితుడు అన్నపురెడ్డి అంజిరెడ్డిని అతనితోపాటు అతని నిర్వహిస్తున్న స్కానింగ్ మిషన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. నిందితుడిని త్రీ టౌన్ పోలీ స్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది. స్కానింగ్ మిషన్ దానికి సంబంధించిన పరికరాలని పంచినామా చేసి సీజ్ చేయటం జరి గింది. పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ 1994 చట్టం ప్రకారం నిందితుడికి పిసి పెయింట్ యాక్ట్ సెక్షన్ సిక్స్ చట్ట రీత్యా లింగ నిర్ధారణ పరీక్షలు చేయ డం నేరంగా పరిగణించి అలాగే సెక్షన్ 23 సెక్షన్ నిర్ధారణ చేస్తున్న సక్షన్ 23 ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల వరకు ఫైన్ అలాగే సెక్షన్ 25 ప్రకారం అతడు స్కానింగ్ మిషన్ ని అనధికారి కంగా పర్చేస్ చేసి ఇటువంటి అర్హత లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలకు పూనుకోపటం వల్ల సెక్షన్ 25 ప్రకా రం ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష లక్ష రూపాయలు అపరాధ రుసుము విధించే అవకాశం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఇలా అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితులని వదిలే ప్రసక్తే లేదని, వారిని దోషులు చట్టం ముందు నిలబెట్టి కఠినమైన శిక్షలు వేయించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఏసిపి టాస్క్ ఫోర్స్ ఏసిపి రవి కి సిబ్బందికి అలాగే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మంచి ఆలోచన..

- ఒక బలపం,పలక,నోట్ బుక్ కి అపూర్వ స్పందన








**కల్లూరు,జూన్ 24 (ప్రజా జ్యోతి)** స్థానిక మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు లో వున్న స్వేచ్ఛ ఐ కేర్ అండ్ అప్టికల్స్ డాక్టర్.సాతునూరి నాగేశ్వరావు (ఆప్తమాలజీ ) స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమం లను చూసి తన వంతు సహాయాన్ని నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడే రెండువేల ఐదు వందల రూపాయల విలువగల స్టేషనరి ని స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ప్రతినిధి వరక రామారావు కి అందించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా మన సంస్థ తరుపున ఐ టెస్టులు చేస్తా అని తక్కువ ధరలో అప్టీకల్స్ ఇస్తామని తెలియజేసారు. అదేవిధంగా ఉబ్బన రఘు, అనుపమల పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు 50 నోట్ పుస్తకాలు అందించడం జరిగింది, దామా అజయ్ కుమార్ జ్ఞాపకార్థం భార్య వెంకటరమణ వారి కుమారులు నోట్ బుక్స్ అందించారు.వీరి సేవా హృదయానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్ మన్ శ్రీ వ్యాల్ ,స్ఫూర్తి ఫౌండేషన్ దాతలు,సభ్యులు వాలంటీర్స్ ధన్యవాదాలు తెలియచేసారు.

## వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా






**పాలేరు జూన్24 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని రాజుపేట, గౌరిల్లపాడు తండా, కిష్టాపురం, జుజ్జులరావు పేట, లింగారం తండా, జిల్ల చెరువు గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుపొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి మరణించిన కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నేలకొండపల్లి సి డి స చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకబత్తిని రామారావు , నెలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుదీర్ రెడ్డి మొక్క ఉపేందర్, నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, భీష్మ చారి ,డేగల మాల్సుర్, ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ, ఇంటూరి పుల్లయ్య, కొండా మహిపాల్, బానోత్ నాగేశ్వరరావు, కణాతల నాగయ్య, వీరన్న, బానోత్ రవి, బానోత్ బాలాజీ నాయక్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ప్రైవేట్ పాఠశాల గోడౌన్ సీజ్ చేసిన ఎం.ఇ.ఒ



**సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి )**పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో నడపబడుతున్న నారాయణ కార్పొరేట్ పాఠశాల కు చెందిన పుస్తకాల గోడౌను మంగళవారం సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు సీజ్ చేశారు.పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు లేకుండా పుస్తకాలు ముద్రించి, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ, తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఏఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల పుస్తకాల గోడౌన్ గోడౌన్ ఎదుట ధర్నా జరిగింది.విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అక్కడికి చేరుకుని విచారించి, పుస్తకాలు విక్రయించే భవనానికి తాళం వేశారు.సత్తుపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల గోడౌన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై తీసుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## మందపాటి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి జూన్24 (ప్రజాజ్యోతి).** మండల పరిధిలోని గౌరీ గూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి వారి మాతృమూర్తి కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,ఆంగోతు రామారావు, షరీఫ్,రఫీ, గఫార్,చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తమ్మినేని చేతుల మీదుగా దొరికిన సెల్ ఫోన్ అందజేత

- నిజాయితీ చాటుకున్న సిపిఐ(ఎం) మండలం కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు



**వైరా ప్రతినిధి జూన్ 24 ప్రజాజ్యోతి :** జూన్ 19వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు చిన్నమునగాల గ్రామం నుంచి ఖమ్మం వెళ్తుండగా చిన్నగోపతి గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై పడి ఉన్న కొత్త సెల్ ఫోన్ దొరికింది. ఫోన్ నెంబర్ల ఆధారంగా ఫోను ఎవరిదో కనుగొనగా అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ అనే వ్యక్తిదని తెలియగా చెరుకుమల్లి కుటుంబరావు వారితో ఫోన్లో మాట్లాడి వారికి సమాచారం ఇచ్చినారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) వైరా పట్టణం, కొణిజర్ల మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న వైరాలోని మిట్టపల్లి ఫంక్షన్ హాల్ కు రమ్మని సమాచారం ఇచ్చారు. రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభానికి విచ్చేసిన సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం చేతుల మీదుగా సెల్ ఫోన్ అందజేశారు. దొరికిన సెల్ ఫోన్ అందజేసి నిజాయితీ చాటుకున్న సిపిఐ(ఎం) కొణిజర్ల మండలం కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావును పార్టీ శ్రేణులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సీనియర్ నాయకులు ధుళిపాళ్ళ వెంకటేశ్వర్లు కొప్పుల కృష్ణయ్యమచ్చా మణి తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

- **18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయలు**
- **రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి కూసుమంచి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**





**పాలేరు జూన్ 24 ప్రజా జ్యోతి :** రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షలకు పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని, రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రైతులను రుణ విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యత నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసే వారని, నేడు ఆ దోపిడినీ తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాలపై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీను సమావేశ పరుస్తారని అన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమం అని, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర, బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ★ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రైతు వేదిక లోని రైతుల నుద్దేశించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 3 లక్షల 53 వేల మంది రైతులకు 430 కోట్ల రైతు భరోసా నేటితో పూర్తయిందని, రైతుకు పెట్టుబడి సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా సహాయంతో పాటు వ్యవసాయం లాభసాటిగా జరగాలని అన్ని రకాల మద్దతు ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడైనా రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మండల అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో వానాకాలం దాదాపు 6 లక్షల 7 వేల ఎకరాల పంట సాగు జరుగుతుందని, దీనికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి వివిధ గ్రామాలవ్యవసాయ విస్తరణ అధికారులు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు భరోసా ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం...మట్టా దయానంద్

- **సీఎం, మంత్రులకు పాలాభిషేకం చేసిన రైతులు. ఘనంగా రైతు సంబరాలు.**





**సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి)**రైతన్నకు భరోసా ఇచ్చి, రైతులను ఆదుకున్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం రైతు సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామ రైతు వేదికలో రైతు సంబరాలను అట్టహాసంగా ఏర్పాటు చేశారు. ఈ సంబరాలకు రైతులు ప్రజాప్రతినిధులు హాజరైనారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు వారి చిత్రపటాలకు పూలు, పాలాభిషేకం చేసి మంత్రివర్గానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ ఇచ్చిన హామీలే కాకుండా,ఇవ్వని హామీలు కూడా తెలంగాణ మంత్రి వర్గం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, కనివిని,ఎరుగని రీతిలో ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల లోపు కాలంలోనే రూ..2లక్షల రుణమాఫీ,హామీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాలు,రైతు భరోసా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు ముందుకు నడిపిస్తున్నాయని,ప్రతి నిరుపేద అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల ప్రభుత్వం, యువత ప్రభుత్వం, నిరుపేదల ప్రభుత్వం వారి అభివృద్ధి కోసమే మంచి మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మంత్రులకు నియోజకవర్గ తరపున రైతులతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్,తాసిల్దార్ సత్య నారాయణ,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్,డి ఈ రాములు,అగ్రికల్చర్ ఏడి శ్రీనివాస్ రెడ్డి,ఏవో శ్రీనివాసరావు,ఎఇఓ ఆశాజ్యోతి నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,గొర్లబారి రామ్మోహన్ రెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు,చల్లగుండ్ల కృష్ణయ్య,రఫీ,రామారావు, షరీఫ్, చారి,మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు రైతులు విరివిగా పాల్గొన్నారు.